# నిర్గమ కాండము 23వ అధ్యాయము

## అబద్ధమునకు అన్యాయమునకు దూరముగా

1 లేనివార్తను పుట్టింపకూడదు; అన్యాయపు సాక్ష్యమును పలుకుటకై దుష్టునితో నీవు కలియకూడదు; 2 దుష్కార్యము జరిగించుటకై సమూహమును వెంబడించవద్దు, న్యాయమును త్రిప్పివేయుటకు సమూహముతో చేరి వ్యాజ్యెములో సాక్ష్యము పలుకకూడదు; 3 వ్యాజ్యెమాడువాడు బీదవాడైనను వానియెడల పక్షపాతముగా నుండకూడదు. 4 నీ శత్రువుని యెద్దయినను గాడిదయైనను తప్పిపోవుచుండగా అది నీకు కనబడిన యెడల అగత్యముగా దాని తోలుకొనివచ్చి వానికప్పగింపవలెను. 5 నీవు నీ పగవాని గాడిద బరువు క్రింద పడియుండుట చూచి, దానినుండి తప్పింపకయుందునని నీవు అనుకొనినను అగత్యముగా వానితో కలిసి దాని విడిపింపవలెను. 6 దరిద్రుని వ్యాజ్యెములో న్యాయము విడిచి తీర్పు తీర్చకూడదు 7 అబద్ధమునకు దూరముగా నుండుము; నిరపరాధినైనను నీతిమంతునినైనను చంపకూడదు; నేను దుష్టుని నిర్దోషినిగా ఎంచను. 8 లంచము తీసికొనకూడదు; లంచము దృష్టిగలవానికి గ్రుడ్డితనము కలుగజేసి, నీతిమంతుల మాటలకు అపార్థము చేయించును. 9 పరదేశిని బాధింపకూడదు; పరదేశి మనస్సు ఎట్లుండునో మీరెరుగుదురు; మీరు ఐగుప్తుదేశములో పరదేశులై యుంటిరిగదా.

**Exodus 23;** ***Laws against falsehood and injustice.*** 23:1 Thou shalt not raise a false report: put not thine hand with the wicked to be an unrighteous witness. 23:2 Thou shalt not follow a multitude to *do* evil; neither shalt thou speak in a cause to decline after many to wrest *judgment:* 23:3 Neither shalt thou countenance a poor man in his cause. 23:4 If thou meet thine enemy's ox or his ass going astray, thou shalt surely bring it back to him again. 23:5 If thou see the ass of him that hateth thee lying under his burden, and wouldest forbear to help him, thou shalt surely help with him. 23:6 Thou shalt not wrest the judgment of thy poor in his cause. 23:7 Keep thee far from a false matter; and the innocent and righteous slay thou not: for I will not justify the wicked. 23:8 And thou shalt take no gift: for the gift blindeth the wise, and perverteth the words of the righteous. 23:9 Also thou shalt not oppress a stranger: for ye know the heart of a stranger, seeing ye were strangers in the land of Egypt.

## సబ్బాతు దినాచరణ – ఏడాదిలో మూడు మారులు పండుగ

10 ఆరు సంవత్సరములు నీ భూమిని విత్తి దాని పంట కూర్చుకొనవలెను. 11 ఏడవ సంవత్సరమున దానిని బీడు విడువలెను. అప్పుడు నీ ప్రజలలోని బీదలు తినిన తరువాత మిగిలినది అడవి మృగములు తినవచ్చును. నీ ద్రాక్షతోట విషయములోను నీ ఒలీవతోట విషయము లోను అలాగున చేయవలెను. 12 ఆరుదినములు నీ పనులు చేసి, నీ యెద్దును నీ గాడిదయు నీ దాసి కుమారుడును పరదేశియు విశ్రమించునట్లు ఏడవ దినమున ఊరక యుండవలెను. 13 నేను మీతో చెప్పినవాటినన్నిటిని జాగ్రత్తగా గైకొనవలెను; వేరొక దేవుని పేరు ఉచ్చరింపకూడదు; అది నీ నోటనుండి రానియ్యతగదు. 14 సంవత్సరమునకు మూడు మారులు నాకు పండుగ ఆచ రింపవలెను. 15 పులియని రొట్టెల పండుగ నాచరింపవలెను. నేను నీ కాజ్ఞాపించినట్లు ఆబీబు నెలలో నీవు ఐగుప్తులో నుండి బయలుదేరి వచ్చితివి గనుక ఆ నెలలో నియామక కాలమందు ఏడు దినములు పులియని రొట్టెలను తినవలెను. నా సన్నిధిని ఎవడును వట్టిచేతులతో కనబడకూడదు. 16 నీవు పొలములో విత్తిన నీ వ్యవసాయముల తొలిపంట యొక్క కోతపండుగను, పొలములో నుండి నీ వ్యవసాయఫలములను నీవు కూర్చు కొనిన తరువాత సంవత్సరాంతమందు ఫలసంగ్రహపు పండుగను ఆచరింపవలెను. 17 సంవత్సరమునకు మూడు మారులు పురుషులందరు ప్రభువైన యెహోవా సన్నిధిని కనబడవలెను. 18 నా బలుల రక్తమును పులిసిన ద్రవ్యముతో అర్పింప కూడదు. నా పండుగలో నర్పించిన క్రొవ్వు ఉదయము వరకు నిలువ యుండకూడదు. 19 నీ భూమి ప్రథమఫలములో మొదటివాటిని దేవుడైన యెహోవా మందిరమునకు తేవలెను. మేకపిల్లను దాని తల్లిపాలతో ఉడకబెట్టకూడదు

***The year of rest, The sabbath, The three festivals.*** 23:10 And six years thou shalt sow thy land, and shalt gather in the fruits thereof: 23:11 But the seventh *year* thou shalt let it rest and lie still; that the poor of thy people may eat: and what they leave the beasts of the field shall eat. In like manner thou shalt deal with thy vineyard, *and* with thy oliveyard. 23:12 Six days thou shalt do thy work, and on the seventh day thou shalt rest: that thine ox and thine ass may rest, and the son of thy handmaid, and the stranger, may be refreshed. 23:13 And in all *things* that I have said unto you be circumspect: and make no mention of the name of other gods, neither let it be heard out of thy mouth. 23:14 Three times thou shalt keep a feast unto me in the year. 23:15 Thou shalt keep the feast of unleavened bread: (thou shalt eat unleavened bread seven days, as I commanded thee, in the time appointed of the month Abib; for in it thou camest out from Egypt: and none shall appear before me empty:) 23:16 And the feast of harvest, the firstfruits of thy labours, which thou hast sown in the field: and the feast of ingathering, *which is* in the end of the year, when thou hast gathered in thy labours out of the field. 23:17 Three times in the year all thy males shall appear before the Lord GOD. 23:18 Thou shalt not offer the blood of my sacrifice with leavened bread; neither shall the fat of my

sacrifice remain until the morning. 23:19 The first of the firstfruits of thy land thou shalt bring into the house of the LORD thy God. Thou shalt not seethe a kid in his mother's milk.

## మార్గము సిద్ధపరచుటకు ముందుగా దేవుని దూత

20 ఇదిగో త్రోవలో నిన్ను కాపాడి నేను సిద్ధపరచిన చోటుకు నిన్ను రప్పించుటకు ఒక దూతను నీకు ముందుగా పంపుచున్నాను.
21 ఆయన సన్నిధిని జాగ్రత్తగా నుండి ఆయన మాట వినవలెను. ఆయన కోపము రేపవద్దు; మీ అతిక్రమములను ఆయన
పరిహరింపడు, నా నామము ఆయనకున్నది. 22 అయితే నీవు ఆయన మాటను జాగ్రత్తగా విని చెప్పినది యావత్తు చేసినయెడల నేను
నీ శత్రువులకు శత్రువును నీ విరోధులకు విరోధియునై యుందును. 23 ఎట్లనగా నా దూత నీకు ముందుగా వెళ్లుచు, అమోరీయులు
హిత్తీయులు పెరిజ్జీయులు కనానీయులు హివ్వీయులు యెబూసీయులను వారున్న చోటుకు నిన్ను రప్పించును, నేను వారిని
సంహరించెదను. 24 వారి దేవతలకు సాగిలపడకూడదు, వాటిని పూజింప కూడదు, వారి క్రియలవంటి క్రియలు చేయక వారిని తప్పక
నిర్మూలము చేసి, వారి విగ్రహములను బొత్తుగా పగులగొట్టవలెను. 25 నీ దేవుడైన యెహోవానే సేవింపవలెను, అప్పుడు ఆయన
నీ ఆహారమును నీ పానమును దీవించును. నేను నీ మధ్యనుండి రోగము తొలగించెదను. 26 కడుపు దిగబడునదియు గొడ్డుదియు నీ
దేశములోను ఉండదు. నీ దినముల లెక్క సంపూర్తిచేసెదను. 27 నన్ను బట్టి మనుష్యులు నీకు భయపడునట్లు చేసెదను. నీవు పోవు
సర్వదేశములవారిని ఓడగొట్టి నీ సమస్త శత్రువులు నీ యెదుటనుండి పారిపోవునట్లు చేసెదను. 28 మరియు పెద్ద కందిరీగలను నీకు
ముందుగా పంపించెదను, అవి నీ యెదుటనుండి హివ్వీయులను కనానీయులను హిత్తీయులను వెళ్లగొట్టును. 29 దేశము పాడై అడవి
మృగములు నీకు విరోధముగా విస్తరింపకుండునట్లు వారిని ఒక్క సంవత్సరములోనే నీ యెదుటనుండి వెళ్లగొట్టును. 30 నీవు అభివృద్ధి
పొంది ఆ దేశమును స్వాధీన పరచుకొనువరకు క్రమక్రమముగా వారిని నీ యెదుట నుండి వెళ్లగొట్టెదను. 31 మరియు ఎఱ్ఱసముద్రము
నుండి ఫిలిష్తీయుల సముద్రము వరకును అరణ్యమునుండి నదివరకును నీ పొలిమేరలను ఏర్పరచెదను, ఆ దేశనివాసులను నీ చేతికప్ప
గించెదను. నీవు నీ యెదుటనుండి వారిని వెళ్లగొట్టెదవు. 32 నీవు వారితోనైనను వారి దేవతలతోనైనను నిబంధన చేసికొనవద్దు. నీవు
వారి దేవతలను సేవించినయెడల అది నీకు ఉరియగును గనుక 33 వారు నీ చేత నాకు విరోధముగా పాపము చేయింప కుండునట్లు
వారు నీ దేశములో నివసింపకూడదు.

***God promises to conduct the Israelites to Canaan*** 23:20 Behold, I send an Angel before thee, to keep thee in the way, and to bring thee into the place which I have prepared. 23:21 Beware of him, and obey his voice, provoke him not; for he will not pardon your transgressions: for my name *is* in him. 23:22 But if thou shalt indeed obey his voice, and do all that I speak; then I will be an enemy unto thine enemies, and an adversary unto thine adversaries. 23:23 For mine Angel shall go before thee, and bring thee in unto the Amorites, and the Hittites, and the Perizzites, and the Canaanites, and the Hivites, and the Jebusites: and I will cut them off. 23:24 Thou shalt not bow down to their gods, nor serve them, nor do after their works: but thou shalt utterly overthrow them, and quite break down their images. 23:25 And ye shall serve the LORD your God, and he shall bless thy bread, and thy water; and I will take sickness away from the midst of thee. 23:26 There shall nothing cast their young, nor be barren, in thy land: the number of thy days I will fulfil. 23:27 I will send my fear before thee, and will destroy all the people to whom thou shalt come, and I will make all thine enemies turn their backs unto thee. 23:28 And I will send hornets before thee, which shall drive out the Hivite, the Canaanite, and the Hittite, from before thee. 23:29 I will not drive them out from before thee in one year; lest the land become desolate, and the beast of the field multiply against thee. 23:30 By little and little I will drive them out from before thee, until thou be increased, and inherit the land. 23:31 And I will set thy bounds from the Red sea even unto the sea of the Philistines, and from the desert unto the river: for I will deliver the inhabitants of the land into your hand; and thou shalt drive them out before thee. 23:32 Thou shalt make no covenant with them, nor with their gods. 23:33 They shall not dwell in thy land, lest they make thee sin against me: for if thou serve their gods, it will surely be a snare unto thee.